

నండూరి వెంకట సుబ్బారావు

# ఎంకి

జానపద
నృత్య
గేయ
నాటకం

కొత్తపల్లి బంగారరాజు

నటాలి ప్రచురణలు

## "ఒకటి రెండు మాటలు"

ఎందరో మహానుభావులు !

శ్రీశ్రీ, చలం, కృష్ణ శాస్త్రి, బసవరాజు అప్పారావు, అడవి బాపిరాజు, పారుపల్లి రామకృష్ణయ్య, భమిడిపాటి రామ సోమయాజులు, వేదం వెంకట రామశాస్త్రులు, గిడుగు రామ్మూర్తి పంతులు, ద్వారం వెంకట స్వామి నాయుడు, యమ్. చలపతిరావు, రుక్మిణీ నాథుడు, రజనీ, పంచాంగ్నుల ఆది నారాయణ శాస్త్రి, ... మరెందరో "ఎంకి" ని గూర్చి ఎన్నో మాటలు చెప్పారు.

అందుకే నేను "ఒకటి రెండు మాటలు" మాత్రం చెప్పదలచాను.

"ఎంకి" మీద వ్యాసాలు వ్రాశారు.

సాహిత్య గ్రంథాల్లో "ఎంకి" ని గూర్చి పేర్కొన్నారు.

ఆంగ్లంలోకి అనువాదం చేశారు.

సంగీత విద్వాంసులు నాదం చేశారు.

చిత్రకారులు "చిత్రాలు" వేశారు.

గాయకులు "గానం" చేశారు.

నాట్యకారులు "అభినయం" చేశారు.

ఇది తెలుసుకుని ప్రత్యేక శైలిలో నేను "జానపద నృత్య గేయ గేయనాటకం" గా ప్రయోగం చేశాను. విజయవంతమయ్యింది. నా ప్రయోగాలన్నింటిలోను ప్రప్రథమ స్థానంలో నిలిచింది.

"ఎంకి" సాహిత్యంలో
తెలుగు పస,
తెలుగు నాదం, తెలుగు రుచి,
తెలిసికొని మన జాతి సాంప్రదాయంలోగల
సొగసు,
జీవనమూ,
పదిమందికిన్నీ మనసుకెక్కించవలెనని నా ప్రయత్నం.



ఎంకి పాటలు మొత్తము 78.

ఒక్కొక్కటి ఒక్కొక్క పుష్పరాజము.

ఈ పుష్పములలో 22 ఎంపిక చేసి నా కథా సంవిధానంతో ముడి వేసి ఒక మాలగా చేశాను.

మూకాభినయం ద్వారా ఒక పాట నుంచి మరో పాటకి కథ నడిపించాను కాని నా మాటలు చేర్చటానికి సాహసించలేకపోయాను.

నండూరి వారి "ఎంకి" పాటలలోవున్న గొప్ప భావాన్ని, ఆ భావాన్ని మౌనంగా అన్నా ప్రదర్శించాను కాని నా మాటలు చేర్చలేక పోయాను.

అందుకే నేను వ్రాసిన కథ కూడా ఆయన భాషలోనే వుంటుంది.

## “ఎంకి పాటలు”

కవి : కీ.శే. నండూరి వెంకట సుబ్బారావు

---

‘ఎంకి పాటలు’ తప్ప మరేమీ రచించని నిష్ఠాపరుడు- నండూరి.

తెలుగు వారి ఆడపడుచుగా ‘ఎంకి’ ని నిల్పి, తెలుగు కవితలో చిరస్మరణీయమైన పాత్రను రూపొందించారు- నండూరి.

“యెంకవ్వరనిలోక మెపుడైన కదిపితే, / యెలుగు నీడలవైపు యేలుసూపింతు”

నని జవాబు చెప్పిన తాత్వికుడు- నండూరి.

నిజమైన ప్రేమ-దాంపత్య భావము- ధరంమపరత వంటి ఆదర్శములు ‘ఎంకి పాటలు’ లో మనకు స్పష్టంగా కనిపిస్తాయి. శ్రావ్యములైన సొంపునింపగల మృదు మధుర గేయములు. ఎంకి నాయుడు బావల దాంపత్య పూతములను, భావోన్నతములను, ముగ్ధ ముగ&ధములును అగ్రప్రణయ గాథలను ‘ఎంకి పాట’ లో కావచ్చును.

---

ఎంకి - నాయుడు బావల ప్రణయగాథ !

**“ ఎంకి ”** (జానపద నృత్య గేయ నాటకం)

కథా రచయిత : Er. కొత్తపల్లి బంగార రాజు (రారాజు)

---

సెక్కిట సిన్నీ మచ్చ, తల్లో పూవులు, మెళ్ళో పూసల పేరుతో ఎంకి వంటి పిల్ల లేదోయి - లేదోయి’ కథలు సెప్పిందంటె కలకాల ముండాల !

నాయుడుబావతో “యెంతసేపున్నాను యిడిసి పెట్టాలేవు- తగు వోళ్ళలో మనకు తలవంపు” లంటూనే నిందించి, తను మాత్రం యిడిసి పెట్టలేక యెనకెనకొస్తూనె యెల్లుతావుంటాది. ఇలా యెంకి ముచ్చట్లు యేన్నానిసెప్పేది.

జాములేతిరి యేళ జడుపు గిడుపూ మాని -సెట్టు పుట్టాదాటి బావ సేనులో ఉంటె మెల్లంగవస్తాది, యెంకి-సల్లంగ వస్తాది యెంకి.

సూపులే ఆపేసి-రూపు వూసే మరసి- వొకరెరుగ కింకొకరు- వొరిగి నిదరోదామని నాయుడు బావ “ఆరి పేయవే దీపము- వెలుగులో నీ మీద నిలపలేనే మనసు ” అంటాడు.

సుఖంగా రాత్రి గడిచింది. తెల్లవారింది. ఎంకి నిద్రలేపుతుంది.

‘లేపకే నా యెంకి, లేపకే నిదరా! యీపాటి సుకము నేనింతవర కెరుగనే! లేపకే నాయెంకి’ అని సరసమాడతాడు.

దినచర్యలు ఆరంభమైనాయి. ఎంకి-వాకిలి ఊడ్చింది, కళ్ళాపి చల్లింది. ముగ్గులేసింది, తులసిని పూజచేసింది, భర్త పాద పూజచేసింది పూలతో ----

---

## “ప్రదర్శనా క్రమంలో ఎంకి పాటలు”

కవి : కీ.శే. నండూరి వెంకట సుబ్బారావు



---

1) నమిలి మింగిన నా యెంకి
2) యెంకి ముచ్చట్లు
3) వొనలచ్చిమి
4) దీపం
5) తెరచాటు
6) సరాగాలు
7) సత్తెకాలపు యెంకి
8) ఆకాలపు నా యెంకి
9) యేటిదరి నా యెంకి
10) నా యెంకి
11) ఆనాటి నావోడు
12) ఉత్తమాయిల్లాలు
13) యెట్టి నాయెంకి
14) యెంకితో బద్రాద్రి
15) కనుపాప
16) పిల్లోడు
17) యెంకిసూపు
18) యెంకి పయనం
19) వుత్తమాటలు
20) రా వొద్దె
21) కటిగ్గుండెల నాయెంకి
22) యెట్టి సరదాలు

--- సత్తెకాలపు యెంకి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Nanduri+Venkata+Subbarao+Yenki**

* * *